జిల్లాలో ఎక్కడా లేని విధంగా తగ్గింపు ధరలు..




# చికెన్ ప్రియులకు ఏకైక చిరునామా శివజ్యోతి



సండే స్పెషల్

రికార్డు స్థాయిలో కస్టమర్లకు ఆఫర్లు..

30ఏండ్లుగా కస్టమర్లకు నమ్మకం.. నాణ్యమైన సేవలు..

## రూ.120కే కేజీ చికెన్ ఇస్తూ కస్టమర్ల మనసు దోచుస్తున్న నిర్వాహకులు

శామ్, ఫిబ్రవరి25(కెరటం ప్రతినిధి)

**చికెన్ అంటే ఇష్టపడేవారు పెద్ద సంఖ్యలో ఉంటారు. మటన్.. ఫిష్ కంటే చికెన్‌ను చాలామంది తినేందుకు ఆసక్తి చూపుతారు. ముక్క లేనిది కొంతమందికి ముద్ద అసలు లోపలికి పోదు. ఆదివారం వచ్చిందంటే చాలు.. ముక్కలు లోపలికి పోవాల్సిందే. ఇక పార్టీలు, ఫంక్షన్లలలో అయితే నాన్ వెజ్ వంటకాలు గుమగుమలాడుతూ ఉంటే.. ఎప్పుడు తిందామా అని అనిపిస్తూ ఉంటుంది. మరి ముక్క తినాలంటే రేట్లు కూడా జర చూసుకోవాలి కదా..!! అందుకే సామాన్యులకు సైతం అందుబాటులో ఉండేలా... జిల్లాలో ఎక్కడా లేని తగ్గింపు ధరలతో చికెన్ అందిస్తోంది మన కొత్తగూడెం రామవరంలోని శివజ్యోతి చికెన్ సెంటర్. జిల్లాలో ఎక్కడా లేని తగ్గింపు ధరలతో చికెన్ ప్రియులకు రూ.120కే కేజీ చికెన్ అందజేస్తూ.. వారి మనసు దోచుకుంటోంది మన శివజ్యోతి చికెన్ సెంటర్. రికార్డు స్థాయి తగ్గింపు ధరలతో పాటు 30ఏండ్ల నుంచి నమ్మకం... నాణ్యమైన సేవలు అందిస్తున్న శివజ్యోతి చికెన్ సెంటర్ సండే స్పెషల్ ప్రత్యేక కథనం..**

### 30 ఏండ్లుగా నమ్మకం.. నాణ్యమైన సేవలు..

కొత్తగూడెం పట్టణానికి చెందిన రామకృష్ణ స్థాపించిన శివజ్యోతి చికెన్ సెంటర్ గత 30 ఏండ్లుగా కొత్తగూడెం పట్టణంతో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ, ఇల్లందు, పాల్వంచ తదితర ప్రాంతాలకు చెందిన చికెన్ ప్రియులకు నమ్మకం.. నాణ్యమైన సేవలు.. అందిస్తోంది. సాధారణంగా ఇతర చికెన్ సెంటర్లల్లో ఉన్న రేట్లకు ఈ చికెన్ సెంటర్‌లో ఉన్న రేట్లకు ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ప్రస్తుతం రూ.160 నుంచి రూ.220 వరకు ఉన్న చికెన్ ధర శివజ్యోతి చికెన్ సెంటర్‌లో మాత్రం కేవలం రూ.120కే అందచేస్తున్నారు. ఇలాంటి ఆఫర్లు ఇవ్వడం ఇక్కడ కొత్తేమీ కాదు. కేజీ చికెన్‌కు అరకేజీ ఉచితంగా ఇచ్చి చికెన్ ప్రియులను అవాక్కయ్యేలా చేసింది. కోడిగుడ్ల విషయంలోనూ మిగతా షాపుల కంటే అతి తక్కువ ధరలకు అందజేస్తూ కస్టమర్ల మనసు దోచుకుంటోంది మన శివజ్యోతి చికెన్ సెంటర్.

### రూ.120కే కేజీ చికెన్...

సాధారణంగా ఎండాకాలం తరుణంలో చికెన్ ధరలు కాస్త తగ్గుముఖం పడడం సహజంగానే మనం చూస్తుంటాం.

అంతేకాదు చికెన్ రేటు తగ్గడానికి వ్యాపారుల మధ్య పోటీ పెరగడం, చికెన్ డిమాండ్ తగ్గడం వంటివి కూడా రేటు తగ్గడానికి కారణం కావచ్చు. కానీ ప్రస్తుతం ఎండలు ముదురుతున్నా... చికెన్ రేట్లు మాత్రం రూ.180 నుంచి రూ.220కి తగ్గడం లేదు. కానీ శివజ్యోతి చికెన్ సెంటర్ మాత్రం రూ.120కే కేజీ చికెన్‌ను హోల్‌సేల్ రేట్‌కు అందజేస్తోంది. దీంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి మరీ ఇక్కడ చికెన్ కొనుక్కోని వెళు_న్నారు. అంతేకాదు నాణ్యమైన చికెన్ అందిస్తుండడంతో చికెన్ పచ్చళ్లు వంటి వివిధ వంటకాలను చేపించుకునేం దుకు జనం ఆసక్తి చూపిస్తున్నారు. మరీ ఇంత తక్కువకే చికెన్ దొరుకుతున్న శివజ్యోతి చికెన్ సెంటర్‌ను మీరూ కూడా ఈ ఆదివారం ఓ లుక్కేసి... ఎం చక్కా.. చికెన్ వెరైటీ లను లాంగిం చేయండి మరి...!!



### కస్టమర్లకు మరింత చేరువ చేయాలని..

ఎక్కువ మంది చికెన్ తినేందుకే ఇష్టపడుతుంటారు. మటన్, ఫిష్ కంటే చికెన్‌కే ఎక్కువ శాతం ప్రాధాన్యత ఇస్తుంటారు. అందకే చికెన్ ప్రియులకు మరింత చేరువగా.. కస్టమర్లకు మా శివజ్యోతి చికెన్ సెంటంర్‌ను తీసుకెళ్లాలన్న సదుద్దేశంతో జిల్లాలో ఎక్కడా లేని తక్కువ ధరకు చికెన్‌ను అందజేస్తున్నాం. మాకు సొంతంగా కోళ్ల ఫారాలు, ట్రాన్స్‌పోర్టు ఉన్న కారణంగా కస్టమర్లపై నిర్వహణ భారాన్ని తగ్గించి హోల్‌సేల్ రేట్లకు చికెన్ ఇస్తున్నాం. భవిష్యత్తులో కూడా సాధ్యమైనంత మేరకు కస్టమర్లకు చేరువలో ధరలు ఉండేలా చర్యలు చేపడతాం. మా కస్టమర్లకు అందుబాటు ధరల్లో నాణ్యమైన చికెన్ ఇవ్వాలన్నదే మా సంకల్పం. కస్టమర్ల నుంచి కూడా మంచి స్పందన వస్తుంది. అది మాకు చాలా సంతృప్తికరంగా ఉంది.

**- ఎస్‌కే. అహ్మాద్,**
**శివజ్యోతి చికెన్ సెంటర్ యజమాని**

# మాటలు చెప్పడం కాదు
# చేతల్లో చేసి చూపిస్తున్నా..

- గాలిలో ఎమ్మెల్యే అయిన వాడిని కాను నేను
- ప్రజల మద్దతుతో వార్డు స్థాయి నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎదిగినవాడిని
- కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- సీఎం కెసిఆర్ సహాయ సహకారాలతో కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు మహర్దశ
- ఒకేసారి 220 కోట్లు మంజూరు చేయించా
- కొత్తగూడెం మున్సిపాలిటీలోని 6, 27 వార్డులలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా



**శామ్, ఫిబ్రవరి25(కెరటం ప్రతినిధి)**

అభివృద్ధి పేరుతో మాటలు చెప్పడం కాదు చేతల్లో చేసి చూపిస్తున్నానని, గాలిలో ఎమ్మెల్యే అయిన వాడిని కాదని, ప్రజల మద్దతుతో వార్డు స్థాయి నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎదిగినవాడినని, ముఖ్యమంత్రి కెసిఆర్ సహాయ సహకారాలతో కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు మహర్ధశ పట్టనున్నదని, ఒకేసారి 220 కోట్లు మంజూరు చేయించానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని 6, 27వ వార్డుల లో సుమారు 70 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన వనమా పార్కు, ప్రగతి మైదానంలో బాస్కెట్ బాల్ కోర్టు, రాజీవ్ పార్క్‌లో మినీ ఫుట్బాల్ కోర్టులను కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్ సహకారంతో కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీలకు రూ.220 కోట్లు నిధులను తీసుకొచ్చానని, ఎవరేమనుకున్నా కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, నేను మాటల మనిషిని కాదని, చేతల మనిషిని అన్న ఎమ్మెల్యే వనమా అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, సింగరేణి జిఎం జక్కం రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రఘు, కౌన్సిలర్లు కోలాపూరి ధర్మరాజు, వేముల ప్రసాద్, రుక్మేందర్ బండారి, పల్లపు లక్ష్మణ్, మునిగడప పద్మ , ఎంపీటీసీ భుఖ్య రుక్మిణి, బిఆర్ఎస్ నాయకులు ఎం.ఏ రజాక్, కాసుల వెంకట్, టీబీజీకేస్ నాయకులు కాపుకృష్ణ, మసూద్, కూరపాటి సుధాకర్, మాదా శ్రీరాములు, క్లాసిక్ దుర్గా, పూర్ణ, గౌస్, బాలాజీ నాయక్, సురేందర్, దొమ్మేటి నాగేశ్వరరావు, మజీద్, రాజేందర్, రుద్రంపూర్ ప్రసాద్, సూర్యనారాయణ, కొయ్యాడ శీను, ఆవునూరు చంద్రయ్య, రెడ్డి బ్రదర్స్, పురుషోత్తం, కూరగాయల శీను, కర్రీ అపర్ణ, కుసపాటి శ్రీను, గుండా రమేష్, తెలుగు అశోక్, విజయ్, లచ్చిరాం, శీను, డాబా నాగేశ్వరావు, భీముడు, మాజీ సర్పంచి రుక్మిణి, ఎస్ మధుసూదన్ రావు, శేఖర్ మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.










## కేటీపీఎస్ ఉద్యోగులు/కార్మికులు జర్నలిస్టుల కోసం
# ఉచిత వైద్య శిబిరం

**శామ్, ఫిబ్రవరి25(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్ క్యాంపస్‌లోని డీఏవీ స్కూల్‌లో నేడు కేటీపీఎస్ ఉద్యోగులు/కార్మికులు, జర్నలిస్టుల కోసం డా. జీఎస్సార్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనుంది. హైదరాబాద్ యశోద ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించనున్న ఈ వైద్య శిబిరంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత కన్సల్టేషన్, మందులు ఇవ్వడంతో పాటు వైద్య నిర్ధారణ పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా సర్జరీలు కూడా చేయడం జరుగుతుంది. 'ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్తు కోసం' అనే నినాదంతో ఏర్పాటు చేసిన డా. జీఎస్సార్ ట్రస్ట్ గత రెండు సంవత్సరాల నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగానే కేటీపీఎస్ ఉద్యోగులు/కార్మికులు, జర్నలిస్టుల మిత్రుల కోసం ప్రత్యేకంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవటం వల్ల సకాలంలో వ్యాధి లక్షణాలు కనుగొని నివారణకు తగిన చర్యలు తీసుకోవచ్చు. కావున కేటీపీఎస్ ఉద్యోగులు, కార్మికులు, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా.గడల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. వివరాలకు డా. జీఎస్సార్ ట్రస్ట్ 900 003 7676ను సంప్రదించాలని తెలిపారు.

### ఏర్పాట్లు పరిశీలించిన డా.గడల..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్ క్యాంపస్‌లోని డీఏవీ స్కూల్‌లో నేడు కేటీపీఎస్ ఉద్యోగులు/కార్మికులు, జర్నలిస్టుల కోసం డా. జీఎస్సార్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా. జీఎస్సార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు శనివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవితేజ, డా. జీఎస్సార్ ట్రస్ట్ సభ్యులు అంజి, ప్రభాకర్, మోదుగు జోగారావు తదితరులు ఉన్నారు.



## ఉచిత గ్రూప్స్ కోచింగ్ సెంటర్‌ను సందర్శించిన మాల మహానాడు నాయకులు

**శామ్, ఫిబ్రవరి25(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో దళిత విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న గ్రూప్స్ ఫ్రీ కోచింగ్ క్యాంప్‌ను భోజన విరామ సమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్ సందర్శించి వారికున్న సమస్యలను అడిగి తెలుసున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా దళితులకు ఫ్రీ కోచింగ్ అని గొప్పలు చెప్పుకుంటూ మారుమూల గ్రామాల నుంచి ఇక్కడికి వచ్చి కోచింగ్ తీసుకునే వారికి రోజు వచ్చి పోవాలంటే నిరుపేద దళితులకు అది ఎలా సాధ్యం వారికి కనీసం టీ ,భోజనాలు, కూడా ఏర్పాటు చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అందువల్ల ఇక్కడ కోచింగ్ తీసుకునే వారి సంఖ్య కూడా చాలా తక్కువగా ఉందని కాబట్టి వెంటనే మారుమూల గ్రామాల నుండి వచ్చే వారికి జిల్లా కేంద్రంలో హాస్టల్ వసతి మరియు భోజన వసతి కల్పించాలని తెలియజేయడం జరిగింది. తద్వారా అక్కడ కోచింగ్ తీసుకునే వారి సంఖ్య పెరిగి దళిత బిడ్డలకు న్యాయం చేసిన వారు అవుతారని, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని వారికి తగిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అంతేగాని ఫ్రీ కోచింగ్ అని చెప్పి ఇలా దళితులను దగా చేస్తే మాల మహానాడు తరపున ఈ పేద దళిత విద్యార్థుల పక్షాన పోరాటం తప్పదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గునిగంటి .కనకయ్య , మూర్తి, శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గుక్కెడు నీటి కోసం గూడెం ప్రజలు

# అగచాట్లు..

## ప్రజా ప్రతినిధులు ఉత్తర కుమార ప్రగల్బాలు మాని చిత్తశుద్ధితో పని చేయాలి

## కిన్నెరసాని జల దీక్ష నిరసన కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్..






**శామ్, ఫిబ్రవరి25(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం లో ప్రజలు గుక్కెడు నీటి కోసం అగచాట్లు పడుతుంటే ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు శనివారం బస్టాండ్ సమీపంలో పట్టణంలోని చిల్డర్న్ పార్క్ ఎదురుగా ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య పై కిన్నెరసాని జలదీక్ష పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారిందని,స్థానిక ఎమ్మెల్యే కిన్నెరసాని నీటి సమస్యను కేసీఆర్ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి 130 కోట్ల రూపాయల నిధులు మంజూరు అవుతున్నాయని ప్రకటించారని గుర్తు చేశారు..నెలలు గడుస్తున్నా నేటికి రూపాయి కూడా మంజూరు కాలేదని,ఎమ్మెల్యే ఉత్తర కుమార ప్రగల్బాలు పలకడం మాని చిత్తశుద్ధితో పని చేయాలని హితవు పలికారు.శీతాకాలంలోనే ఇంతటి దయనీయ పరిస్థితి ఉంటే వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో మరింత దుర్బర పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు..వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు..లేదంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అవసరమైతే కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ గంధం మల్లికార్జునరావు,సాయి,అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కోలా మల్లికా,కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,కేతిని కుమారి,మాలోత్ భానుమతి తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షలకు టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, ఏజెన్సీ పరిరక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు లాల్ సింగ్ నాయక్,ఎల్ఎచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్,రమేష్ నాయక్,జనసేన రాష్ట్ర నాయకులు నౌతన్,బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురిమిళ్ల శంకర్,తెలంగాణ విభిన్న ప్రతిభ వంతుల సంఘం అధ్యక్షుడు సతీష్ గుండపునేని,తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు మూతి రామకృష్ణ తదితరులు మద్దతు తెలిపారు.దీక్షలను స్వేరోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకబత్తిని వీరయ్య నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు.







# క్రికెట్ మ్యాచ్ ప్రారంభించిన జీఎం

**శామ్, ఫిబ్రవరి25(కెరటం ప్రతినిధి)**

ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్ నందు కీర్తిశేషులు లేట్ గుడిపూడి అభిలాష్ జ్ఞాపకార్థంగా ఏర్పాటుచేసిన అభిలాష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా పాల్వంచ, రుద్రంపూర్ క్రికెట్ టీమ్స్ మధ్య జరుగుతున్నటువంటి క్రికెట్ మ్యాచ్‌ను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, కొత్తగూడెం ఏరియా టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి దోహద పడుతాయని యువత క్రీడలలో పాల్గొనాలని తెలియజేశారు మరియు ఇంటర్ నేషనల్ క్రికెటర్ శ్రీ విహారి మన సింగరేణి కుటుంబ సభ్యుడని మీరు కూడా అతనిని ఆదర్శంగా తీసుకొని క్రికెట్ లో రాణించాలని కోరినారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ను కీర్తిశేషులైనా లేట్ గుడిపూడి అభిలాష్ జ్ఞాపకార్ధంగా ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని టోర్నమెంట్ ఏర్పాటు చేసినటువంటి గుడిపూడి అభిలాష్ కుటుంబ సభ్యులకు, మిత్రులకు మరియు రుద్రంపూర్ యూత్ ఆర్గనైజర్స్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, డీజీఎం పర్సనల్ పి.సామ్యూల్ సుధాకర్, కొత్తగూడెం ఏరియా టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణా రెడ్డి, త్రిబుల్ ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన రుద్రంపూర్ యూత్ ఆర్గనైజర్స్, క్రికెట్ ఆడుతునటువంటి క్రీడకారులు పాల్గొన్నారు.





# ఫలించిన సిఐటియు పోరాటం

## పీఎంహెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు విడుదల

**శామ్, ఫిబ్రవరి25(కెరటం ప్రతినిధి)**

సమ్మె విరమించిన కార్మికులులి సిఐటియు ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ పిఎంహెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ కార్మికులు బకాయి వేతనాల కోసం జనవరి 3 నుంచి ప్రారంభించిన నిరవధిక సమ్మె పోరాటం ఫలించింది. కార్మికుల వేతనాల కోసం ఒక కోటి 11 లక్షల రూపాయలు భద్రాచలం ఐటిడిఏకు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 కోట్ల రూపాయలను వేతనాల కోసం ప్రభుత్వం విడుదల చేసింది 22 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని జనవరి 3 నుండి సిఐటియు ఆధ్వ ర్యంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నిరవధిక సమ్మెను ప్రారంభించింది. సమ్మె ప్రారంభం అయిన తర్వాత రెండుసార్లు హైదరాబా దులోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహించారు. హైదరాబా దులోని ఇందిరా పార్కు వద్ద నిరాహార దీక్ష నిర్వహించారు. జిల్లాలో పినపాక భద్రాచలం కొత్తగూడెం ఇల్లందు ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ఖాళీ కంచాలతో మూడుసార్లు ధర్నాలు నిర్వహించారు. పట్టు వదలకుండా సిఐటియు అండదండలతో హాస్టల్ వర్కర్లు నిర్వహించిన పోరాటం ఫలితంగా వేతన బకాయిలకు సంబంధించిన బడ్జెట్ విడుదల చేశారు. డిడి రమాదేవి కార్మికులతో చర్చించి బడ్జెట్ కాపీని అందజేసి సమ్మెను విరమింప చేశారు. సోమవారం లేదా మంగళవారం నాటికి వచ్చిన బడ్జెట్ మొత్తం వేతనాలను కార్మికుల ఎకౌంట్లో జమ చేస్తామని తెలిపారు. అయితే ఇంకా మిగిలిన 10 నెలల వేతనాలకు కూడా వెంటనే బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 527ను అమలు చేసి క్యాటరింగ్ పద్ధతి తేవాలని నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జీవో ప్రకారమే పిఆర్సీను వర్తింపజేస్తూ 15,600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్యాటరింగ్ పద్ధతి వల్ల కార్మికుల వేతనాలు తగ్గిపోతాయని హాస్టల్లో నిర్వహణ కూడా కష్టమవుతుందని సిఐటియు పేర్కొన్నది. పని భారాన్ని పెంచి శ్రమ దోపిడీ చేయడానికి జీవో నెంబర్ 527ని ప్రభుత్వం తెచ్చిందని ఏ శాఖలో లేని విధంగా గిరిజన సంక్షేమ శాఖలో కార్మికులతో ప్రభుత్వం వ్యట్టిచాకిరి చేయించుకుంటుందని సిఐ టియు పేర్కొన్నది. బకాయి వేతనాల కోసం పోరా డిన విధంగానే బహుళ రూపాల్లో పిఆర్సి అమలు కోసం జీవో నెంబర్ 527 రద్దు కోసం దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని సిఐటియు జిల్లా అధ్య క్షులు కే.బ్రహ్మాచారి తెలిపారు. సిఐటియు అంతోటి పోరాడి విజయం సాధించిన ఔట్సోర్సింగ్ కార్మికు లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ జిల్లా కార్యదర్శి అజ్మీరా హీరా లాల్, నాయకులు జోడి లక్ష్మి, నాగమణి, నోపా శ్యామల, శ్రీను, రాములు, ధర్మమ్మ, సావిత్రి, భద్రమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జనవరి మూడు నుండి ప్రారంభించిన సమ్మెను విరమించి కార్మికు లందరూ విధుల్లో చేరుతున్నట్లు డిడికి తెలియజేయడం జరిగింది.

# మానవ అక్రమ రవాణ

# చట్టరీత్యా నేరము

## కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎ. నీరజ

**శామ్, ఫిబ్రవరి25(కెరటం ప్రతినిధి)**




మానవ అక్రమ రవాణ చట్టరీత్య నేరమని, పేదరికము, ఆర్థిక అవసరాల కోసం ఉపాధి కల్పిస్తామని మహిళలను మరియు పిల్లలను బలవంతపు వెట్టి చాకిరి, లైంగిక దోపిడీ, బానిసత్వం వాటిలోకి దింపి వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేయిస్తున్నారని అలాంటివారికి చట్టపరంగా కట్టిన శిక్షలు ఉంటాయని న్యాయమూర్తి తెలిపారు. శనివారం పాత కొత్తగూడెంలో ఉన్న గౌతమ్ నగర్ లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగ పాల్గొన్న అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎ.నీరజ ప్రసంగిస్తూ.. ఆర్థిక అవసరాల కోసం కొంతమంది మహిళలు సెక్స్ వర్కర్స్ గా మారుతున్నారని అలాంటి వారికి పునరవాసం కల్పించి వారికి స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వ%శీ% కృషి చేయాలని తెలిపారు. హిజ్రాలు సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని వారికున్నటువంటి హక్కుల ప్రకారం వారికి పునరావాసం, స్వయం ఉపాధి, పెన్షన్, ప్రభుత్వ పథకాలలో వారికి సమాన అవకాశాలను కల్పించాలని కోరారు. కుటుంబం,సమాజం మరియు దేశము యొక్క ఉజ్వల భవిష్యత్తును రూపొందించడానికి మహిళా సాధికారత చాలా అవసరమని, రాజ్యాంగం ప్రకారం స్త్రీలు, పురుషులకు సమాన అవకాశాలు కల్పించబడ్డాయని ఈ సందర్భంగా తెలిపారు. ఉచిత న్యాయము కొరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు దరఖాస్తు ను ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నుండి చీఫ్ వి. పురుషోత్తమ్ రావు, డిప్యూటీ పి. నిరంజన్ రావు, అసిస్టెంట్స్ జి.నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ, న్యాయవాదులు రమేష్ కుమార్ మక్కడ్,కాసాని రమేష్, మెండు రాజమల్లు, సెక్యూర్ ఎన్. జి. ఓ రాజేంద్రప్రసాద్, పి. ఎల్.వి రాజమణి, సఖి నుండి సుభశ్రీ తదితరులు పాల్గొన్నారు.








రెండో విడత అక్రిడిటేషన్ కమిటీ

# సమావేశం నిర్వహించండి

- కలెక్టర్‌ను కలిసిన టియుడబ్ల్యూజే(టిజేఎఫ్) నేతలు
- అర్హులందరికి మంజూరు చేస్తానని జిల్లా కలెక్టర్ అనుదిప్ దురిశెట్టి హామీ

**శామ్, ఫిబ్రవరి25(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండో విడత అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించి ధరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, టెంజూ జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, జర్నలిస్టుల సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు చంద్ర నరసింహారావులు జిల్లా కలెక్టర్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందచేశారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు ఉన్నారని, మొదటి విడతలో వారికి అక్రిడిటేషన్‌లు రాక ఇబ్బందులు పడుతున్నారని, రెండో విడుత సమావేశం నిర్వహించి అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించి అర్హులైన అందరికి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తానని జిల్లా కలెక్టర్ అనుదిప్ దురిశెట్టి హామీ ఇచ్చినట్టు యూనియన్ బాధ్యులు తెలిపారు.



## ఏఐసీసీ ప్లీనరీ సమావేశం 2వ రోజు పాల్గొన్న ఏడవల్లి

**శామ్, ఫిబ్రవరి25(కెరటం ప్రతినిధి)**

ఛత్తీస్‌గడ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరుగుతున్న ఏఐసిసి 85వ ప్లీనరీ సేషాన్స్ రెండవ రోజు సమావేశంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐసీసీ ప్లీనరీ 2వ రోజు పాల్గొన్న టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు

**శామ్, ఫిబ్రవరి25(కెరటం ప్రతినిధి)**




ఛత్తీస్‌గడ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరుగుతున్న ఏఐసిసి ప్లినరిలో 2రోజు సమావేశంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ ప్లీనరీలో కీలక నిర్ణయాలను కాంగ్రెస్ పార్టీ తీసుకో నున్నట్టు టీపీసీసీ సభ్యులు నాగా సీతారా ములు అన్నారు. అలాగే గ్రామ, మండల, వార్డు స్థాయిలలో పార్టీ యూనిట్ల ఏర్పాటు వంటి పలు మార్పులతో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి 30 సవరణలను కూడా చేయనున్నారు.